# కార్మికులకు అండగా కేసీఆర్

- వందశాతం మీకోసం ఆలోచించే నేత
- వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించారు
- కోలిండియాలో లేని హక్కులు సాధించారు
- వర్షం వల్ల నిన్న సభలో పూర్తిగా మాట్లాడలేకపోయారు
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- కేటీకే 5 ఇంక్లైన్, గణపురం కేటీపీపీలో ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న కేటీపీపీ ఉద్యోగులు



కేటీపీపీలో మాట్లాతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)/ గణపురం : కార్మికులకు సీఎం కేసీఆర్ ఎల్లవేళలా అండగా ఉంటారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 ఇంక్లైన్, గణపురం మండలంలోని కేటీపీపీలో మధ్యాహ్న భోజన సమయంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావుతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రతి కార్మికుడిని కలుస్తూ చేసిన పనులు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ కార్మికుల గురించే ఆలోచిస్తారని, సింగరేణి సంస్థను ఎలా కాపాడుకోవాలని తపన పడుతుంటారన్నారు. ఈక్రమంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు సైతం నెరవేర్చారని, కోలిండియాలో లేని హక్కులను సైతం నేడు సింగరేణి కార్మికులు అనుభవిస్తున్నారన్నారు. జాతీయ పార్టీ, ఆ పార్టీ అనుబంధ జాతీయ కార్మిక సంఘం పోగొట్టిన వారసత్వపు ఉద్యోగాలను తిరిగి సాధించి కార్మికులకు కానుకగా ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో సింగరేణిలో మొత్తం సుమారు 15 వేల మంది కార్మిక పిల్లలు ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. నిన్న భూపాలపల్లికి వచ్చి కేసీఆర్ బహిరంగ సభలో ప్రసంగించారని, సింగరేణి కార్మికుల సమస్యలు, సాధించిన హక్కులు, అధికారంలోకి వస్తే చేయబోయే పనులను వివరించే ప్రయత్నం చేయగా వర్షం కారణంగా పూర్తిగా చెప్పలేకపోయారని తెలిపారు. సమస్యల పరిష్కారంపై ఆయన పూర్తి క్లారిటీతో ఉన్నారన్నారు. 16 శాతం ఉన్న లాభాల వాటాను 32 శాతానికి పెంచి ఇచ్చారన్నారు. బీజేపీ బొగ్గు గనులను ప్రైవేటు పరం చేసే ప్రయత్నం చేయగా సీఎం కేసీఆర్ తో పాటు టీబీజీకేఎస్, కార్మికులు ఆందోళనలు చేయడంతో తాత్కాలికంగా వాయిదా పడిందన్నారు. మళ్లీ బీజేపీ ప్రైవేటు పరం చేసే అవకాశాలున్నాయని తెలిపారు. సింగరేణి మనుగడలో ఉండాలన్నా, బొగ్గు గనుల ప్రైవేటు పరం కాకుండా ఉండాలన్నా మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. తన పదవీ కాలంలో అహర్నిశలు కష్టపడి భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. మరోసారి అవకాశమిస్తే శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. విజ్ఞులైన ఉద్యోగులు, ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య, కేటీకే 5 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ సాంబయ్య, ఆలయ కమిటీ ఇన్‌చార్జి దేవరకొండ మధు, నాయకులు రత్నం సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, నల్లబెల్లి సదానందం, సమ్మిరెడ్డి, కనుకయ్య, రాంచెందర్, మల్లారెడ్డి, కుమార్, రవి, లక్కాకుల శ్రీనివాస్, అవినాశ్, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పోలుసానీ లక్ష్మీ నరసింహారావు, పార్టీ గణపురం మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, భూపాలపల్లి మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్‌రెడ్డి, నాయకులు సాంబయ్య, దేవేందర్‌రావు, రమేశ్, సధాకర్, దేవేందర్, శ్రీనివాసరావు, రవి, పవన్, బైరగాని కుమారస్వామి, రత్న, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, సంపత్, రమేశ్, సతీశ్, రవి, రాజయ్య, తిరుపతి, శ్రీనివాస్, రామనర్సింహారావు, హఫీజ్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- సారును, కారును గుర్తుంచుకోవాలి
- తల్లిదండ్రులు లేని నాకు కేసీఆర్ ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిండు
- ఓటు వేసి ఆశీర్వదించండి
- ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి
- పట్టణంలో ఇంటింటి ప్రచారం
- దండం పెట్టి ఓట్లు అభ్యర్థించిన బడే



ప్రచారంలో భాగంగా టీస్టాల్ వద్ద టీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి

ములుగురూరల్, నవంబర్ 25 : ములుగుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి, సారును, కారు గుర్తును గుర్తుంచుకొని ఓట్లు వేయాలని ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలతో పాటు ఇంటింటి ప్రచారం చేపట్టారు. అవ్వ, అక్క, చెల్లె, అన్న, తమ్మి, బాపు అంటూ ఆప్యాయంగా పలుకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని దండం పెట్టి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ ములుగును జిల్లాగా చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. నాటికి, నేటికి ములుగు ఎంతో మారిందని, ఈ మార్పు వెనుక కేసీఆర్ కృషి ఎంతో ఉందన్నారు. తల్లిదండ్రులు లేని పేదింటి బిడ్డనైన నాకు సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా గొప్ప అవకాశం ఇచ్చి బీఆర్ఎస్ తరుపున ఎన్నికల బరిలో నిలిపారన్నారు. తనకు దీవెనలు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉద్యమాల కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఇల్లు నాకు పుట్టినిల్లని, ప్రజలంతా తన కుటుంబమే అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచిన సీతక్క ములుగులో చేసిన అభివృద్ధి ఆవగింజైనంత కూడా లేదన్నారు. చేసిందంతా బీఆర్ఎస్సే అన్నారు.

## చేసిన మంచిని గుర్తించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి

ములుగుకు సీఎం కేసీఆర్ చేసిన మంచిని గుర్తించి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని నాగజ్యోతి అన్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్య, వైద్యం ములుగులో కనుచూపు మేర కానరాలేదన్నారు. స్వరాష్ట్రంలో పేదల ఆరోగ్య రక్షణ నిమిత్తం వైద్యాన్ని సీఎం కేసీఆర్ బలోపేతం చేసి ములుగు దవాఖానను అప్‌గ్రేడ్ చేశారన్నారు. మన ఊరు-మన బడితో విద్యార్థులకుకార్పొరేట్ స్థాయి విద్య అందుతున్నదన్నారు. ప్రచారంలో ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, మాజీ ఎంపీపీ మస్రగాని వినయ్‌కుమార్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, నాయకులు గజ్జి నగేశ్, దూడబోయిన శ్రీనివాస్, దొడ్డిపెల్లి రఘుపతి, గడ్డమీది భాస్కర్, కోగిల మహేశ్ పాల్గొన్నారు.



దుకాణాదారుడికి నమస్కరించి ఓటు అభ్యర్థిస్తున్న నాగజ్యోతి



మాడల్ ఈవీఎంలో తన గుర్తును చూపిస్తున్న బడే నాగజ్యోతి



మహాముత్తారంలో మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

# బీసీ బిడ్డను ఆశీర్వదించండి

- కాంగ్రెస్ అభ్యర్థి నాపై కుట్ర చేస్తున్నడు.. నాకు సేవచేసే భాగ్యం కల్పించండి
- బీఆర్ఎస్‌తోనే మంథని అభివృద్ధి : నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధూకర్

మహాముత్తారం, నవంబర్ 25 : బీసీ బిడ్డనైన తనను మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రజలను కోరారు. శనివారం ఆయన మండలకేంద్రంతో పాటు మహబూబ్‌పల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ బీసీ బిడ్డనైన తాను రాజకీయంగా ఎదగడం జీర్ణించుకోలేని కాంగ్రెస్ అభ్యర్థి తనను అడ్డుగా తొలగించాలని భావిస్తున్నాడని ఆరోపించారు. మీ కళ్ల ముందే ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌గా ఎదిగానని, 15 ఏండ్లుగా కాంగ్రెసోళ్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్ట మధు అంటే అన్నం పెట్టేవాడినని, పెండ్లిళ్లు చేసే వాడినని, చదువులు చెప్పించే వాడినని, దవాఖాన్లో చూపించే వాడినని తనకు ఎవరిని బెదిరించడం, తిట్టడం చేతకాదన్నారు. ఎమ్మెల్యేగా తాను చేసిన పనులు మీ కండ్ల ముందే కనబడుతన్నాయన్నారు. అనేక ఏండ్లు పాలించిన వారు ఏం పనులు చేశారో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గొల్లపల్లి నుంచి ముకునూర్ వరకు తాను అభివృద్ధి చేయని ఊరులేదన్నారు. అటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, ఇటు తన తల్లి పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాని తెలిపారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్వచర్ల రాజు, సింగిల్‌విండో చైర్మన్ సోమ శాంతకుమార్, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు మార్క రాముగౌడ్, ఎంపీటీసీ శ్రీపతి సురేశ్, కాటారం సబ్ డివిజన్ అధికార ప్రతినిధి జగన్‌నాయక్, మండల అధికార ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.